

భౌతిక శాస్త్ర పరీక్షకు 23,129 మంది హాజరు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

భౌతిక శాస్త్ర పదో తరగతి పరీక్షలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం తెలిపారు. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో శనివారం భౌతిక శాస్త్ర పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు 24 వేల 132 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 23,219 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారన్నారు. 913 మంది ఈ పరీక్షకు గైర్హాజరయ్యారు. వీరి హాజరు శాతం 96.22గా నమోదైంది. జిల్లావ్యాప్తంగా 139 పరీక్ష కేంద్రాలలో లైన్ స్క్వాడ్ 39 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా జిల్లా విద్యాశాఖ అధికారి 3 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశారు. ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఒక పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. మొత్తంగా 43 పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. భౌతిక శాస్త్ర పరీక్ష ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా ప్రశాంతంగా ముగిసిందని డిఇఒ తెలిపారు.

బిసి ఓట్లపై గురి..!

- ఎంపీ అభ్యర్థుల ఎంపికలో వైసిపి ఎత్తుగడ
- ఏలూరు, నరసాపురం రెండుచోట్ల ఎంపీ అభ్యర్థులుగా బిసిలే
- జిల్లాలో బలమైన శెట్టిబలిజ, యాదవుల ఓట్లు కొల్లగొట్టే వ్యూహం
- అదేదారిలో టిడిపి, ఏలూరు టిక్కెట్ ఇరువురు యాదవ సామాజిక తరగతికే
- నరసాపురం ఎంపీ స్థానం బిజెపికి కేటాయించడంతో టిడిపి ఏమీచేయలేని పరిస్థితి
- ఏలూరు ఎంపీ అభ్యర్థులు ఇద్దరూ స్థానికేతరులే కావడం కొసమెరుపు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో బలమైన బిసి తరగతికి చెందిన శెట్టిబలిజ, యాదవుల ఓట్లను కొల్లగొట్టేందుకు వైసిపి ఎత్తుగడ వేయగా, టిడిపి సైతం అదేదారిలో అడుగులు వేసిన పరిస్థితి నెలకొంది. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికలో వైసిపి, టిడిపి ఒకే దారిలో నడవగా, నరసాపురం పార్లమెంట్ ఎంపికలో మాత్రం కొంత ఇంకా ఎటూతేలని పరిస్థితి నెలకొంది. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థులుగా టిడిపి, వైసిపి యాదవ సామాజిక తరగతికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేశాయి. నరసాపురం ఎంపీ అభ్యర్థిగా శెట్టిబలిజ తరగతికి చెందిన గూడూరి ఉమాబాలను వైసిపి ఎంపికచేయగా, ఈ స్థానం పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడంతో టిడిపి ఏమీచేయలేని పరిస్థితి నెలకొంది. ఇరు పార్టీలు ఆర్థిక బలంతోపాటు, సామాజిక తరగతి లెక్కలను పక్కగా వేసుకుని అభ్యర్థుల ఎంపిక జరిపినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా ప్రస్తుత మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్‌కుమార్ యాదవ్‌ను చాలా రోజుల క్రితమే వైసిపి ప్రకటించింది. టిడిపి మాత్రం తమ అభ్యర్థి ఎంపికలో నాన్చుడి ధోరణి అవలంబించడంపై తీవ్ర విమర్శలు సైతం వెల్లువెత్తాయి. ఎట్టకేలకు శుక్రవారం టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థిగా మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అల్లుడు పుట్టా మహేష్ యాదవ్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఎంపీ అభ్యర్థి ఎంపికలో రెండు పార్టీలూ ఒకే తరహాలో ముందుకు సాగాయి. ఏలూరు పార్లమెంట్ పరిధిలోని దెందులూరు, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ద్వారకాతిరుమల, న్యూజివీడు వంటి నియోజకవర్గాల్లో యాదవ సామాజిక తరగతి ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. దీంతో బిసికి టిక్కెట్ ఇచ్చామంటూ చెప్పుకోవడంతోపాటు, యాదవుల ఓట్లను తమవైపు తిప్పుకునేందుకు వైసిపి పాచిక పన్నింది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతుండడంతో పార్లమెంట్ అభ్యర్థికి ఓటు వేసిన అదే సామాజిక తరగతి ఓటర్లు అసెంబ్లీ అభ్యర్థికి కూడా వేస్తారని, దీంతో అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోవచ్చని ఎత్తుగడ వైసిపి వేసినట్లు తెలుస్తోంది.



ఎత్తుగడ ఫలించేనా?

నరసాపురంలో పార్లమెంట్ పరిధిలో శెట్టిబలిజ, ఏలూరు పార్లమెంట్ పరిధిలో యాదవ సామాజిక తరగతి ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ఈ రెండు సామాజిక తరగతులు గత నుంచి టిడిపికి మద్దతుగా నిలుస్తూ వస్తున్నాయి. టిడిపికి బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న ఈ రెండు బిసి తరగతికి చెందిన ఓట్లను తమవైపు తిప్పుకునేందుకు వైసిపి రెండు ఎంపీ సీట్లను బిసిలకు కేటాయించి ఎన్నికల ఎత్తుగడ వేసినట్లు చర్చ కొనసాగుతోంది. ఈ ఎత్తుగడలో భాగంగానే ముందుగానే కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను, గుడాల ఉమాబాలను ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరు ముమ్మరంగా ప్రచారం సైతం నిర్వహిస్తున్నారు. ఏలూరు ఎంపీ టిక్కెట్ వైసిపి యాదవ సామాజిక తరగతికి కేటాయించడంతో టిడిపి డైలమాలో పడింది. అదేసామాజిక తరగతికి టిక్కెట్ ఇవ్వకపోతే గెలుపు కష్టమన్నట్లు ఆపార్టీ నాయకుల్లో చర్చలు సాగాయి. దీంతో కామవరపుకోటకు చెందిన గోరుముచ్చి గోపాల్ యాదవ్‌ను బరిలోకి దింపనున్నట్లు పెద్దఎత్తున ప్రచారం సాగింది. గౌడ సామాజిక తరగతికి చెందిన అభ్యరిని దించాలన్న ఆలోచన సైతం చేసినట్లు తెలిసింది. ఎన్నో వడపోతల అనంతరం యనమల రామకృష్ణుడు అల్లుడు పుట్టా మహేష్ యాదవ్‌కు టిక్కెట్ కేటాయించారు. ఇరుపార్టీలు ఆర్థిక బలం ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపికచేయగా, ఇరువురు అభ్యర్థులు స్థానికేతరులు కావడం విశేషం. వైసిపి అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ పశ్చిమగోదావరి జిల్లా తణుకు ప్రాంతానికి చెందిన వ్యక్తికాగా, టిడిపి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ కడపజిల్లాకు చెందిన వ్యక్తి.

గతానికి భిన్నంగా అభ్యర్థుల ఎంపిక

ఏలూరు పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక గత ఎన్నికలకు భిన్నంగా సాగిందని స్పష్టంగా తెలుస్తోంది. గత ఎన్నికల సరళిని పరిశీలిస్తే టిడిపి ఏలూరు ఎంపీ టిక్కెట్‌ను 1989 నుంచి 2019 వరకూ కమ్మ సామాజిక తరగతి వారికే కేటాయించింది. బోళ్ల బుల్లిరామయ్య, తర్వాత మాగంటిబాబు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ సైతం అదే సామాజిక తరగతికి చెందిన సినీనటుడు కృష్ణ, తర్వాత, మాంగటి బాబు, అనంతరం 2004, 2009లో కావూరి సాంబశివరావుకు కేటాయించిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర విభజన తర్వాత వైసిపి 2014లో కాపు సామాజిక తరగతికి చెందిన తోట చంద్రశేఖర్‌ను, 2019లో వెలమ దొర సామాజిక తరగతికి చెందిన మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు కుమారుడు శ్రీధర్‌కు టిక్కెట్ కేటాయించారు. ఈసారి రెండు పార్టీలు బిసి తరగతిలోని యాదవ సామాజక తరగతికి టిక్కెట్ కేటాయించిన పరిస్థితి నెలకొంది. ఆర్థిక బలంలేదన్న కారణంతో టిడిపి మాజీ ఎంపీ మాగంటిబాబును పక్కకు పెట్టినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో వైసిపి నుంచి ఎంపీగా పోటీచేసి గెలిచిన కోటగిరి శ్రీధర్ ఈసారి పోటీకి దూరంగా ఉన్న పరిస్థితి. నరసాపురం పార్లమెంట్ టిక్కెట్ సైతం అత్యధికం క్షత్రియ సామాజిక తరగతికి కేటాయించిన పరిస్థితి నెలకొంది. ఈసారి నరసాపురం ఎంపీ టిక్కెట్ బిజెపి ఎవరికి కేటాయిస్తుందో ఇంకా తేలాల్సి ఉంది.

పదో తరగతి పబ్లిక్ దందా..!

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కొత్త దందా తెరపైకొచ్చింది. పబ్లిక్ పరీక్షల నిర్వహణ పేరుతో ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల నుంచి రూ.200 నుంచి రూ.500 వరకూ అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా వసూలు చేసిన సొమ్ము మొత్తాన్ని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వ పాఠశాలలకు అందించినట్లు తెలిసింది. అయితే ఈ తతంగమంతా విద్యా శాఖకు తెలిసే జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ వసూళ్లపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- పరీక్షల నిర్వహణ పేరుతో అక్రమ వసూళ్లు
- ప్రయివేట్ పాఠశాల విద్యార్థుల నుంచి రూ. 200 నుంచి రూ.500 వసూలు
- ఆ సొమ్ము మొత్తాన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నామంటున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం
- విద్యా శాఖ కనుసన్నల్లోనే జరుగుతోందని విమర్శలు




ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో పదో తరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకూ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, భౌతికశాస్త్రం పరీక్షలు జరిగాయి. ఈ నెల 30వ తేదీ వరకూ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ పకడ్బంధీగా ఏర్పాట్లు చేసింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 21,341 విద్యార్థులు, గతేడాది పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు 6,085 మంది కలిపి 27,426 మంది 127 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహణకు 127 మంది చీఫ్ సూరింటెండెంట్లు, 127 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 15 మంది అడిషనల్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 22 మంది మొదటి కస్టోడియన్లు, మరో 22 మంది, రెండో కస్టోడియన్ల అధికారులను నియమించారు.

ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఆరుగురు, సి కేటగిరి రూటు ఆఫీసర్లు 24 మంది, రూటు ఆఫీసర్లు 8 మంది, సహాయ రూట్ ఆఫీసర్లు ఎనిమిది మంది సిట్టింగ్ స్క్వాడ్లు 24 మంది, ఇన్విజిలేటర్లు 1,390 మందిని నియమించారు. విద్యార్థులు పరీక్ష రాసిన తర్వాత పరీక్షా పత్రాలను 22 స్టోరేజ్ పాయింట్లులో భద్రపరుస్తున్నారు. సీసీ కెమెరాల నిఘాలో జరుగుతున్న పరీక్షలను వీరంతా నిరంతరం పరీక్షిస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకూ జరిగిన పరీక్షల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. అయితే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఎంత పకడ్బంధీగా జరుగుతున్నప్పటికీ అక్రమ వసూళ్లు కలకలం రేపాయి. పరీక్షల ప్రారంభానికి ముందే ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పరీక్షల నిర్వహణ పేరుతో విద్యార్థుల నుంచి రూ.200 నుంచి రూ.500 వరకూ వసూలు చేసి ప్రభుత్వ పాఠశాలలకు అందించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ సొమ్ముతో పరీక్షా కేంద్రాలకు వచ్చిన ఇన్విజిలేటర్లకు, ఇతర పరీక్ష నిర్వహణ సామగ్రికి, పరీక్షల పర్యవేక్షణ కేంద్రాలకు వచ్చే వివిధ స్థాయి అధికారులకు వివిధ ఖర్చుల ఖర్చు చేయడం జరుగుతుందని ఓ ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయుడు తెలిపారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాల నిర్వహణ కూడా ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రూ.500 నుంచి రూ.వెయ్యి సొంత డబ్బులు పరీక్షల నిర్వహణకు వెచ్చించినట్లు మరో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు తెలిపారు. అయితే విద్యార్థులు కాపీకి పరీక్షల నిర్వహణ అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అయితే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూళ్లకు పాల్పడడంతో అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాలకు వచ్చే ఇన్విజిలేటర్ గాని ఇతర ఏ అధికారులను కూడా ప్రలోభ పెట్టకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధన తుంగలోతొక్కి మరీ వసూలు చేసిన సొమ్మును వారికే ఖర్చు చేస్తున్నామని చెప్పడం పలు విమర్శలకు తావిస్తున్నాయి. అయితే ఈ తాతంగమంతా జిల్లా విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లోనే జరిగిందని పలు ఆరోపణ వినిపిస్తున్నాయి. అయితే దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫీజుల పేరుతో అక్రమంగా దోచుకుంటున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పరీక్షల నిర్వహణ పేరుతో వసూళ్లకు పాల్పడడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నిస్తున్నారు. అయితే జిల్లాలో ఇంత తతంగం జరుగుతున్నా జిల్లా అధికారి యంత్రాంగం ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు అక్రమ వసూళ్లపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం..

డిఇఒ వెంకటరమణ




పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహణకు కేంద్రాల దగ్గర నుంచి అధికారుల నియామకం, మౌలిక వసతుల కల్పన అన్నీ ప్రభుత్వ పరంగానే చేశాం. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడడం నిబంధనలకు పూర్తి విరుద్ధం. ఇలా వచ్చిన సొమ్మును ప్రభుత్వ పాఠశాలలకు అందించడం కూడా నిబంధనలకు విరుద్ధమే. ఇటువంటి ఘటనలు తన దృష్టికి ఇప్పటివరకూ రాలేదు. అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తెలిస్తే ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఓటర్లలో చైతన్యం కోసమే స్వీప్

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

రాజోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. శనివారం ఏలూరు కొత్త బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ల నమూనా, ఇవిఎంలపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని దీనిపై జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇవిఎంలపై అవగాహన కలిగించేందుకు జనసామర్థ్యం కలిగిన బస్టాండ్ వంటి ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన ఓటర్లందరూ తమ ఓటుహక్కు వినియోగించుకునేలా వివిధ రూపాల్లో అవగాహన పర్యటన జరుగుతుందన్నారు. ఓటర్లలో చైతన్యం పెంచేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామని, అందులో భాగంగా ఇప్పటివరకూ 1,700లకు పైగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ పనుల్లో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నామన్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు ఏర్పాటుకు కనీసం 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలన్నారు. వీటిని పొందేందుకు సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే వాటిని అధికారులు పరిశీలించి అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు.



ఓటర్ల నమూనా, ఇవిఎంలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఇప్పటికే హోర్డింగులు, బ్యానర్లు, తొలగించడం జరిగిందని ఇంకా ఏమైనా ఎక్కడైనా ఉంటే తెలియజేస్తే ఫ్లైయింగ్ స్క్వాడ్ ద్వారా వాటిని పరిశీలించి తొలగించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా 24 ఫ్లైయింగ్ స్క్వాడ్లతో పాటు ఎస్ఎస్‌టి, వివిఎస్‌టి బృందాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే సి.విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను 100 నిమిషాలలోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వాట్సప్ మెసేజ్, ఫోటోల ద్వారా ఎన్నికలకు సంబంధించిన నిజమైన, కచ్చితమైన సమాచారాన్ని ప్రజలు 9491041435 వాట్సప్ నంబరుకు కూడా పంపొచ్చన్నారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి టి.శ్రీనివాస విశ్వనాథ్, డిఆర్‌డిఎ పీడీ ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్‌డిఒ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి, జిల్లా ప్రజా రవాణా అధికారి వరప్రసాద్, ఏలూరు తహశీల్దార్ ముఖర్జీ, మున్సిపల్ కమిషనరు వెంకటకృష్ణ పాల్గొన్నారు.

పోలవరం జనసేన టిక్కెట్ చిర్రి బాలరాజుకే..!

ఎట్టకేలకు వీడిన ఉత్కంఠ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం, జీలుగుమిల్లి



పోలవరం జనసేన టిక్కెట్ చిర్రి బాలరాజుకే దక్కింది. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ జనసేన అగ్రనాయకులు నాగబాబు శనివారం పత్రం అందజేశారు. దీంతో గత కొంతకాలంగా పోలవరం టిక్కెట్‌పై సాగుతున్న సస్పెన్షన్‌కు తెరపడింది. పోలవరం టిక్కెట్ జనసేనకు కేటాయించడంపై టిడిపి నాయకులు, కార్యకర్తల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. అంతేకుండా జనసేన తరపున టిక్కెట్ కోసం మరికొంత మంది పోటీపడిన పరిస్థితి నెలకొంది. దీంతో చిర్రి బాలరాజుకు టిక్కెట్ వస్తుందా అన్న అనుమానాలు నెలకొన్నాయి. జనసేన అధికారికంగా టిక్కెట్ కేటాయించడంతో చిర్రి బాలరాజు అనుచరుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. జీలుగుమిల్లి మండలానికి చెందిన చిర్రి బాలరాజు గతంలో వైసిపిలో ఉంటూ 2019 ఎన్నికల్లో వైసిపి తరుపున ఎంఎల్ఎ సీటు కోసం ప్రయత్నించారు. సీటు రాకపోవడంతో జనసేనలో చేరారు. ఆ ఎన్నికల్లో చిర్రి బాలరాజుకు జనసేన సీటు ఇచ్చింది. 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా చిర్రి బాలరాజు ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి పోలవరం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా చిర్రి బాలరాజు ఉన్నారు. ఈ టిక్కెట్ కోసం చాలా మంది ప్రయత్నాలు చేసిన పరిస్థితి నెలకొంది. ఈ సీటు చిర్రి బాలరాజుకు రావడానికి కరాటం కుటుంబం చక్రం తిప్పినట్లు తెలుస్తోంది.

బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడాలి

భగత్‌సింగ్ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దేశంలో ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి వంటి మతోన్మాద పార్టీలకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్‌కు ఇచ్చే నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. శనివారం ఉదయం స్థానిక సిపిఎం ఆఫీస్‌లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు పార్టీ ఏలూరు కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితంగా పోరాడిన ధీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లన్నారు. భారత దేశంపై సామ్రాజ్యవాద పెత్తనాన్ని సహించ లేదన్నారు. బ్రిటిష్ వారి నుంచి విముక్తితో పాటు దేశంలో సమసమాజం స్థాపించాలని వారు పోరాడారని గుర్తు చేశారు. స్వాతంత్ర పోరాటం క్రమంలో ప్రజల మధ్య మత విభజనను భగత్ సింగ్ వ్యతిరేకించారని, వీరి ముగ్గురు అతి చిన్న వయస్సులోనే తమ ప్రాణాలు అర్పించారని తెలిపారు.



భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న రవి, తదితరులు

కాని ఆనాడు స్వాతంత్ర పోరాటంలో ఎటువంటి పాత్ర లేని ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు నేడు అధికారంలో ఉన్నాయన్నారు. బిజెపికి స్వాతంత్ర పోరాట వీరుల పేరు తలచే అర్హత లేదన్నారు. బిజెపి మనదేశంలో పిల్లల పాఠ్య పుస్తకాల్లో భగత్ సింగ్, గాంధీ, సుభాష్ చంద్ర బోస్ వంటి వీరుల పాఠాలు లేకుండా చేస్తున్నారని, పాఠ్య పుస్తకాలలో జ్యోతిష్యం, మూఢత్వ భావాలు చొప్పిస్తున్నారని అన్నారు. దేశ చరిత్రను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ వక్రీకరిస్తుందని విమర్శించారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశంలో మతోన్మాద బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల విధానాలు తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పివి.రామకృష్ణ, సీనియర్ నాయకులు పి.ఆదిశేషు, ఎ.శ్యామల రాణి, బి.జగన్నాథరావు, జె.గోపి పాల్గొన్నారు.

అవాస్తవాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలను వ్యాప్తి చేసి, అనవసర విషయాలను పోస్టింగ్ చేసి, అసభ్య పదజాలాలను వినియోగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, వీటి ఫిర్యాదుల కొరకు ప్రత్యేక నెంబర్‌ను జిల్లాలో ఏర్పాటు చేశామని జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి స్పష్టం చేశారు. ఏలూరు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి స్వయంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. నియమాలు ఉల్లఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక మాధ్యమికాల ద్వారా సోషల్ మీడియా వేదికగా జిల్లా వ్యాప్తంగా చేసే పోస్టులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ మొత్తం వ్యవస్థను సైబర్ సెల్ టీం నిర్వహిస్తుందని తెలిపారు. ఎవరైనా సమాజంలో ఒక వ్యవస్థను కానీ ఒక మతాన్ని కానీ ఒక పార్టీని కానీ ఒక వర్గాన్ని కానీ రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టినట్లయితే వారికి ఐదేళ్లపాటు జైలు శిక్ష పడుతుందని, దానితోపాటు జరిమానా కూడా పడుతుందని ఆమె తెలిపారు. గ్రూపులు నిర్వహించే అడ్మిన్లు వివాదాస్పదమైన పోస్టులను పెడితే ఐటీ యాక్ట్‌లోని ఐపీసీ సెక్షన్ 153 ఏ కింద మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని అన్నారు. ఐపిసి సెక్షన్ 354 ప్రకారం మహిళలను ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్ వేదికగా వేధింపులకు గురి చేస్తే వాటికి కూడా ఐదేళ్ల జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ద్వారా జరిగే ఇబ్బందికరమైన పరిస్థితులను పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వస్తే 9030004969 నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చునని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి స్వరూప రాణి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి మేరీ ప్రశాంతి

చనిపోయిన నాయకుల విగ్రహాలకు ముసుగు అవసరం లేదు

సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముక్కంటి

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

రాజకీయ పార్టీలకు చెందిన మరణించిన నేతల విగ్రహాలకు ముసుగుతో పాటు గతంలోనే ఏర్పాటు చేసిన శిలాఫలకాలు మూసివేయాల్సిన అవసరం లేదని ఏలూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మెరుగు ముక్కంటి, నగర కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ అన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషు రాజకీయ నేతల విగ్రహాలు, శిలాఫలకాలను వస్త్రాలతో మూయాలన్న నిబంధన ఎన్నికల కోడ్‌లో లేదన్నారు. అలాంటి విషయాల్లో ఎటువంటి అపోహలకు పోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోడ్ నిబంధనలను తు.చా తప్పకుండా ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నూతనంగా ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు గాని, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయకూడదన్నారు. రాజకీయ నేతల కార్యక్రమాలలో, ప్రచారాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొంటే ఎన్నికల నిబంధన ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏలూరు నగరం, నియోజవర్గంలో ఉల్లంఘనలు జరిగితే నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చని, లేనిపక్షంలో సివిజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రయివేట్ ఇళ్లపై రాజకీయ పోస్టర్లు, హోర్డింగ్స్ ఉండరాదన్నారు. ప్రభుత్వం గుర్తించిన హోర్డింగ్స్‌పైన అనుమతి తీసుకుని మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. అలా కాని పక్షంలో కోడ్ ఉల్లగించినట్టు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏలూరు నియోజవర్గంలో నూరు శాతం ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

మాస్ కాపీయింగ్‌కు పాల్పడొద్దు : ఐటిడిఎ ఎపిఒ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని బర్రింకలపాడు గిరిజన గురుకుల పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో శనివారం జరుగుతున్న పదో తరగతి పరీక్షను ఐటిడిఎ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి పివిఎస్ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా సిబ్బంది చూడాలని ఆదేశించారు. మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలలో మొత్తం 543 మంది విద్యార్థులకు గాను 442 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఎంఇఒ ఎస్.బుచ్చయ్య తెలిపారు. 101 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలియజేశారు.



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎపిఒ

గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర వసతి గృహం తనిఖీ

పరీక్షా కేంద్రం పరిశీలించిన అనంతరం ఆయన జీలుగుమిల్లిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో స్టాక్ రిజిస్టర్‌ను, సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం స్టాక్ పాయింట్, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన వంటకాలను అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పదోతరగతి పిల్లలకు జరిగే నైట్ స్టడీ హవర్స్ గురించి విద్యార్థులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.పెద్దిరాజు, వసతి గృహ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగ్గురు వాలంటీర్లు తొలగింపు

ప్రజాశక్తి - ఏలూరు

కొయ్యలగూడెం మండలం పరింపూడిలో ఇద్దరు మహిళా వాలంటీర్లను, ఉంగుటూరు మండలం నారాయణపురంలో వాలంటీర్ అరుణ్‌కుమార్‌ను విధుల నుంచి తొలగించినట్లు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వైసిపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు గాను వారిని తొలగించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు పట్టణంలోని కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో జగన్నాథ స్వామి వారి ఊరేగింపు సందర్భంగా ఈనెల 24వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎపి ఇపిడిసిఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలోని మెయిన్ బజార్, అగ్రహారం, న్యూ మార్కెట్, గజ్జలవారి చెరువు ఏరియా, గడియార స్థంభం ఏరియా, కుండి సెంటర్, పెరుగుచెట్టు ఏరియా పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

ఎన్నికల నిబంధనల ప్రకారం తనిఖీ

ప్రజాశక్తి - కామవరపుకోట

ఎన్నికల నిబంధనల ప్రకారం వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు కామవరపుకోట మండల ఎన్నికల ఎస్ఎస్ టీమ్ అధికారి మొహిద్దిన్ తెలిపారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా సమీపంలో ఎన్నికల చెక్ పోస్ట్‌లో వాహనాలను తనిఖీ చేశారు. పర్మిషన్ లేని పార్టీ జెండా కలిగిన వాహనాల నుంచి జెండాలను తొలగింప చేశారు. పలు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొహిద్దిన్ మాట్లాడుతూ ఎన్నికలలో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం, చీరలు, నగదు వంటి వాటిని రవాణా జరుపుతున్నట్లయితే తనిఖీలు నిర్వహించి ఎన్నికల నిబంధనలకు మించి ఉన్నట్లయితే సీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ రామకృష్ణ, ఫోటోగ్రాఫర్ మధు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: నూజివీడు పట్టణంలోని సిఐ మూర్తి ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మూర్తి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నగదు, అక్రమ మద్యం రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్రమ మద్యం, నగదు, పెద్ద మొత్తంలో ఏవైనా వస్తువులు రవాణా జరిగితే తప్పనిసరిగా ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

బుట్టాయగూడెం: బుట్టాయగూడెంలోని నెహ్రూ బొమ్మ సెంటర్‌లో రానున్న ఎన్నికల సందర్భంగా ఎస్ఐ వెంకన్న తమ సిబ్బందితో తనిఖీ నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలు లో ఉన్న నేపథ్యంలో బుట్టాయగూడెం నెహ్రూ బొమ్మ సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేశారు.

టిటిడికి కూరగాయల వితరణ

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

తిరుమల తిరుపతి దేవస్థానానికి శ్రీవెంకటేశ్వర స్వామి విద్య అన్నదానానికి నూజివీడు నుంచి 12 టన్నుల కూరగాయలను శనివారం వితరణగా అందించారు. మండలంలోని దేవరగుంట గ్రామానికి చెందిన నక్క సత్యనారాయణ ఆధ్వర్యంలో దాతల సహకారంతో కూరగాయలను పంపారు. శ్రీశైలం దేవస్థానానికి 3.50 టన్నులు, ద్వారకాతిరుమల(చిన్నవెంకన్న తిరుపతి)కి 3.50 టన్నులు, విజయవాడ దుర్గమ్మ గుడికి 2.50 టన్నుల కూరగాయలను పంపించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహనరావు, కోదాటి రవి, ఉదయ్ పాల్గొన్నారు.

గుండె వ్యాధికి ఇంజక్షన్ ఉచితం

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధికి ప్రభుత్వం స్టెమి అనే కార్యక్రమం ద్వారా రూ.45 వేలు విలువచేసే ఇంజక్షన్‌ను పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు ఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ గుండెనొప్పి వచ్చిన తరువాత ఈ ఇంజక్షన్‌ను ఇవ్వడం ద్వారా రోగుల ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. గుండె సంబంధిత వ్యాధులకు ఇక్కడ ఉచితంగా పరీక్షలు చేసి రోగులకు ఇంజక్షన్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న దూలం స్వాతి

'సంక్షేమ సారధికే పట్టం కట్టాలి'

ప్రజాశక్తి - ముదినేపల్లి

నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ సారధి జగనన్నకే రాబోయే ఎన్నికల్లో పట్టం కట్టాలని ఎంఎల్ఎ డిఎన్ఆర్ కోడలు దూలం స్వాతి అన్నారు. మండలంలోని పెదగొన్నూరు శివారు విశ్వనాద్రిపాలెంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వైసిపి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి ఎంఎల్ఎ, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దూల నాగేశ్వరరావు, కారుమూరి సునీల్ యాదవ్‌లకు విజయాన్ని చేకూర్చి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆర్‌వివి.సత్యనారాయణ, వైస్ ఎంపిపి సిహెచ్.సునీత, గ్రామ సర్పంచి తాడంకి శిరీష, పార్టీ మండల ప్రెసిడెంట్ ఎం.యేసుబాబు, వైసిపి నాయకులు తాడంకి రాజేష్, శీలం రామకృష్ణ, దివి సతీష్, కె.విష్ణువర్ధన్, సాయి పాల్గొన్నారు.

బాలరాజుకు పోలవరం సీటు కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం నియోజకవర్గ సీటు జనసేన నియోజకవర్గ కన్వీనర్ చిర్రి బాలరాజుకి కేటాయించడం పట్ల శనివారం జనసేన పోలవరం నియోజకవర్గ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కూటమి పొత్తులో భాగంగా గత కొన్ని నెలలుగా ఉత్కంఠ రేపిన సస్పెన్స్‌కి తెర పడింది. నియోజకవర్గంలో టిడిపికే దాదాపు సీటు కేటాయిస్తారని బొరగం శ్రీనివాసులుకి ఈసారి అవకాశం వస్తుందని ఆశించినా టిడిపి శ్రేణులకు ఆశాభంగమయ్యింది. నియోజకర్గ సీటు చిర్రి బాలరాజుకి ఇచ్చిన తరుణంలో నియోజకవర్గంలో ఏడు మండలాల్లో కూడా ఎలాంటి హడావిడి హంగామా చేయలేదు. ఆశాభంగం కలిగిన నేతలను నొప్పించకుండా ఉండేందుకు జనసేన నాయకులు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నారు.

మహిళల చైతన్యమే గెలుపునకు నాంది

మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన

ముసునూరు : మహిళల చైతన్యమే తన గెలుపును సూచిస్తుందని మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ముసునూరు మండలం గుడిపాడు గ్రామంలో ముద్దరబోయిన అభిమానుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి రాజీనామా చేసి తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లుగా చెప్పిన సమయంలో తన వెనుక 100 మందే ఉంటారని ఓ వర్గానికి చెందిన కొందరు నాయకులు అన్నారన్నారు. అయితే నేడు తన అభిమానులు ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ సమావేశాలకు మహిళలు అధికంగా రావడం చూసి తనను విమర్శించిన నాయకుల్లో వణుకు ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ తెలిపారు. భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ఏలూరు పట్టణంలోని ఎస్‌విఆర్‌కె జూనియర్ కళాశాలలో శనివారం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల విచిత్ర వేషధారణ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. దీనికి నగరంలోని పలు విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం యువతని మంచి మార్గంలో పెట్టాల్సింది పోయి చెడు మార్గం వైపు తీసుకువెళుతున్నారని విమర్శించారు. యువతని మత్తుపదార్థాల వైపు తీసుకువెళ్లడమేకాకుండా ప్రస్తుతం ఉన్న యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించలేక పోతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పాఠశాలల్లో, హాస్టల్‌లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. లేనిచో ఒక్కో విద్యార్థి మరో భగత్ సింగ్‌లా మారతారని, ప్రభుత్వాలను గద్దె దించుతారని హెచ్చరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు వి.ఠాగూర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బాలికల విభాగం కన్వీనర్ రాజేశ్వరి, ఎస్ఎఫ్ఐ నాయకులు జానకిరామ్, పవన్, వంశీ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం టౌన్ : చిన్న వయసులోనే ఉద్యమ బాట పట్టి తనదైన విప్లవ పోరాట శైలిలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన విప్లవ తార భగత్‌సింగ్ అని డివైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి షేక్ మాబూ సుభాని తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో డివైఎఫ్ఐ పట్టణ సభ్యులు పి.ఏడుకొండలు ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజేష్, ఏలియారెడ్డి, పి.యోగి ఉజ్వల్ పాల్గొన్నారు.



ఏలూరు అర్బన్: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వేషధారణలో చిన్నారులు

నిడమర్రు: మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి అని సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు అన్నారు. భువనపల్లి రావిచెట్టు మూడు రోడ్ల జంక్షన్‌లో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సభ శనివారం నిర్వహించారు. సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో కోన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గవర సత్యనారాయణ, వెలగలేటి మోహన, కమ్మిలి నాని, సంకు కోడూరి, పెద్ద కాపు సంకు మురళీ, గున్నమురాము, షేక్ మస్తాన్ నివాళులర్పించారు.

కామవరపుకోట: స్వతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి కామవరపుకోటలో శనివారం నిర్వహించారు. యువజన సమైక్య నాయకులు శెట్టి నాగ బాలాజి అధ్యక్షతన జరిగిన భగత్ సింగ్ వర్ధంతి సభలో ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి ఎఐవైఎఫ్ చింతలపూడి ఏరియా మాజీ అధ్యక్షుడు టివిఎస్ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సభలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : బుట్టాయగూడెం ప్రభుత్వ బిసి బాలుర పాఠశాల వసతి గృహంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.సాయి, ఎం.మంగరాజు, జి.శ్యామ్, కె.రామ్, బి.రాజ్ కుమార్, పి.అఖిల్ పాల్గొన్నారు.

జీలుగుమిల్లి: మండలంలో స్వతంత్ర సమరంలో బలిదానం చేసిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 93వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక భగత్ సింగ్ నగర్ లో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఎన్. అప్పారావు, నిర్మల, కట్టం నాగేశ్వరావు, బాబురావు, అక్బర్, శ్రీను పాల్గొన్నారు.

టి.నరసాపురం : స్థానిక శ్రీసాయి సూర్య హైస్కూల్‌లో అరసం అధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరసం రాష్ట్ర కార్యదర్శి బిఎన్.సాగర్‌తో కలిసి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పాండురంగారావు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల పవన్, అరసం కార్యకర్త పురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉంగుటూరులో రూ.2.59 లక్షలు సీజ్

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో భాగంగా ఉంగుటూరు నియోజవర్గంలో శనివారం రూ.2.59 లక్షలు నగదు సీజ్ చేసినట్టు రిటర్నింగ్ అధికారి ఖాజావలి పేర్కొన్నారు. గణపవరం మండలం పిప్పరలో రూ.61,000, ఉంగుటూరులో రెండుచోట్ల రూ.1.98 లక్షలు వెరసి రూ.2.59 లక్షలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఫ్లయింగ్ స్కాడ్ అధికారుల బృందం తనిఖీల్లో ఈ సొమ్ము పట్టుబడింది. రూ.50 వేల పైబడి నగదుతో ప్రయానించేవారు వాటికి సంబంధించిన ఆధారాలు వెంట తెచ్చుకుని చూపిస్తే చాలని తెలిపారు.

కామవరపుకోట: ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లో శనివారం సిబ్బంది తనిఖీ చేస్తున్న సమయంలో ఏలూరుకి చెందిన హార్డ్‌వేర్ వ్యాపారం చేసే మాలి జితేంద్ర కుమార్(39) నుంచి రూ.లక్ష 20 వేలు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఎస్ టీమ్ అధికారి ఎండి మొహిద్దిన్ తెలిపారు. డబ్బును వాహనాల తనిఖీలలో భాగంగా గుర్తించి, సీజ్ చేసి తడికలపూడి పోలీస్ స్టేషన్‌లో హ్యాండ్ ఓవర్ చేసినట్లు తెలియజేశారు.

బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సత్యప్రకాష్

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఇందుపల్లి సత్య ప్రకాష్, మడుపల్లి మధుర రవిశంకర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ శనివారం మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల ఐక్యత కోరుతూ సమస్యల పరిష్కారానికి తాము అండగా ఉంటామన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులను పలువురు న్యాయవాదులు అభినందించారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

చింతలపూడి నియోజకవర్గ ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో స్వచ్ఛందంగా, నిష్పక్షపాతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని సిఐ రాజేష్ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల నియమావళి ప్రోగ్రాం సిఐ రాజేష్ నియంత్రుత్వంలో శనివారం నిర్వహించారు. ఎటువంటి రాజకీయ వత్తులకు తలొగ్గకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

అనుమతులన్నీ సువిధతోనే : కలెక్టర్

ఏలూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, సమావేశాలు, ప్రదర్శనలు, మైక్ సెట్స్, వాహనాలు, హోర్డింగులు వంటి వినియోగానికి సువిధ యాప్ ద్వారా ఖచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల ప్రచార నియమాలు, సువిధ యాప్‌పై అవగాహన తదితర అంశాలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార అనుమతుల కోసం అభ్యర్థులు, పార్టీలు 48 గంటల ముందుగా సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు అనుమతులు ఇస్తారన్నారు. ఈ యాప్ ద్వారా నిస్పక్షపాతంగా అందరికి ఒకే విధమైన సేవలు అందించబడతాయన్నారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులైన ఎస్.భరత్ రావు(బిఎస్‌పి), నెరుసు నెలరాజు(బిజెపి), ఎస్.బాబూ ప్రసాద్(కాంగ్రేస్), ఎం.ధశరధకుమార్(ఆమ్ ఆద్మీ), ఉప్పాల జగదీష్ బాబు, యు.బాలానందం(టిడిపి), దిరిశాల సూర్యచంద్రరావు(వైసిపి), కలెక్టరేట్ ఎఒ కె.కాశీ విశ్వేశ్వర రావు హాజరయ్యారు.

భౌతికశాస్త్రం పరీక్షకు 118 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - కలిదిండి

పదవ తరగతి భౌతిక శాస్త్రం పరీక్షకు 118 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఒ పిడుగు ప్రభాకర బాబు తెలిపారు. మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాలలో పరీక్ష జరిగిందన్నారు. ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 228 మందికి 220 మంది హాజరు కాగా, కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 328 మందికి 324 హాజరు కాగా, శశి హై స్కూల్‌లో 123కి 84 మంది హాజరు కాగా, కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 267కి 253 మంది హాజరు కాగా, క్రాంతి హై స్కూల్‌లో 98 మందికి 72 హాజరు, భాస్కరరావు పేటలో 167 మంది విద్యార్థులకు 160 మంది హాజరైనట్లు తెలిపారు. మండలంలో మొత్తం 1211 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 1093 మంది హాజరైనట్లు ప్రభాకర బాబు తెలిపారు.

పోలవరం: మండలంలో ఐదవ రోజు పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. పోలవరం మండలంలో గూటాల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 152 మంది విద్యార్థులకు 120 మంది విద్యార్థులు, పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 262 మంది విద్యార్థులకు 256 మంది విద్యార్థులు, సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 118 మంది విద్యార్థులకు గాను 70 మంది విద్యార్థులు హాజరైనట్లు హెచ్ఎం తెలిపారు.

సంక్షేమ పథకాల ఘనత జగన్‌దే

ఎన్నికల ప్రచారంలో వైసిపి ఇన్‌ఛార్జి విజయరాజు

ప్రజాశక్తి - చింతలపూడి

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు పేదల ఇంటి వద్దకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి కంభం విజయరాజు తెలియజేశారు. శనివారం లింగపాలెం మండలం వేములపల్లి గ్రామంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని ప్రారంభించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి జగన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలందరి సహకారం, ఆశీస్సులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీను పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

నూజివీడు రూరల్: ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలని పాటించాలని డిఎస్‌పి లక్ష్మయ్య అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏ విధమైన అవాంతరాలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమాచారం అందగానే ఫ్లయింగ్ టీమ్స్ అందుబాటులోకి వచ్చి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

సూపర్‌వైజర్ బివిఎల్.మంగాదేవి

ప్రజాశక్తి - కామవరపుకోట

ప్రభుత్వం అంగన్వాడీ ద్వారా అందిస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని పిల్లలకు సక్రమంగా ఇచ్చినట్లయితే పిల్లలు ఆరోగ్యవంతంగా పెరుగుతారని సూపర్ వైజర్ బివిఎల్.మంగాదేవి అన్నారు. తప్పనిసరిగా తమ పిల్లలను అంగన్‌వాడీ సెంటర్‌కు పంపించాలని తెలిపారు. పౌష్టికాహారం పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా చివరి రోజు వెల్ బేబీ కార్యక్రమాన్ని రామన్నపాలెంలో నిర్వహించడం జరిగింది. ఒక సంవత్సరం లోపు ఉన్నటువంటి పిల్లల్ని వారి బరువుల ఆధారంగా చూడగా బేతంపూడి అభినవ్ అనే పదవ నెల బాబు ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు ఉండటం వల్ల ఆ బాబుని ఆరోగ్యవంతమైన బిడ్డగా గుర్తించి 'వెల్ బేబీ ప్రైజ్' ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎస్.జగదీశ్వరి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: నూజివీడు పట్టణంలోని ముస్లిం పేటలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ నూజివీడు సిడిపిఒ నూరాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, కిషోర బాలికలు పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మాతా శిశురక్షణకు కృషి చేస్తుందన్నారు.

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఈ.పి. నెం. 48/2018 ఇన్ ఓ.ఎస్. నెం. 8/2011

బిట్వీన్:
నున్న వెంకట శ్రీదేవి -డి. హెచ్. ఆర్
మరియు
1. గుణ్ణం భాగ్యలక్ష్మి (డైడ్)
2. పువ్వాడ సత్యనారాయణ
3. పువ్వాడ సురేష్
4. పువ్వాడ మల్లిఖార్జున -జె. డి. ఆర్స్

డి. హెచ్. ఆర్ తరఫున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు వారెంట్ గ్రంథంలో జె.డి.ఆర్‌లు 2 నుండి 4 అయిన మీకు పై గ్రంథంలో నోటీసులు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిస్టర్డు పోస్టు ద్వారా పలుమార్లు పంపించిననూ, అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట ది. **01-04-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు** హాజరు కావలెను. మీరు స్వయంగా కానీ, మీ తరపు ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇవటూరి కిషోర్
తణుకు డి. హెచ్. ఆర్. తరపు అడ్వకేట్
తేది:21-03-2024 సెల్: 9848544550

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఈ.పి. నెం. 50/2018 ఇన్ ఓ.ఎస్. నెం. 286/2010

బిట్వీన్:
నున్న వెంకట శ్రీదేవి -డి. హెచ్. ఆర్
మరియు
1. గుణ్ణం భాగ్యలక్ష్మి (డైడ్)
2. పువ్వాడ సత్యనారాయణ
3. పువ్వాడ సురేష్
4. పువ్వాడ మల్లిఖార్జున -జె. డి. ఆర్స్

డి. హెచ్. ఆర్ తరఫున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు వారెంట్ గ్రంథంలో జె.డి.ఆర్‌లు 2 నుండి 4 అయిన మీకు పై గ్రంథంలో నోటీసులు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిస్టర్డు పోస్టు ద్వారా పలుమార్లు పంపించిననూ, అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట ది. **01-04-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు** హాజరు కావలెను. మీరు స్వయంగా కానీ, మీ తరపు ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇవటూరి కిషోర్
తణుకు డి. హెచ్. ఆర్. తరపు అడ్వకేట్
తేది:21-03-2024 సెల్: 9848544550

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఈ.పి. నెం. 47/2018 ఇన్ ఓ.ఎస్. నెం. 316/2010

బిట్వీన్:
కోరా రామారావు -డి. హెచ్. ఆర్
మరియు
1. గుణ్ణం భాగ్యలక్ష్మి (డైడ్)
2. పువ్వాడ సత్యనారాయణ
3. పువ్వాడ సురేష్
4. పువ్వాడ మల్లిఖార్జున -జె. డి. ఆర్స్

డి. హెచ్. ఆర్ తరఫున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు వారెంట్ గ్రంథంలో జె.డి.ఆర్‌లు 2 నుండి 4 అయిన మీకు పై గ్రంథంలో నోటీసులు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిస్టర్డు పోస్టు ద్వారా పలుమార్లు పంపించిననూ, అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట ది. **01-04-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు** హాజరు కావలెను. మీరు స్వయంగా కానీ, మీ తరపు ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇవటూరి కిషోర్
తణుకు డి. హెచ్. ఆర్. తరపు అడ్వకేట్
తేది:21-03-2024 సెల్: 9848544550

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి వారి కోర్టులో, జూనియర్ డివిజన్

O.S. 346/2021

మధ్య:
విజయా బ్యాంకు Now బ్యాంక్ ఆఫ్ బరోడా
Rep. by its మేనేజర్, తణుకు -వాది
మరియు
1. వేముల లక్ష్మణ, S/o. మోహనరావు, హిందూ, పురుషుడు, 32 సం॥లు, డో.నెం. 4-115, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. సన్నిధిరాజు రామకృష్ణ, S/o. రామారావు, హిందూ, పురుషుడు, 50 సం॥లు, డో.నెం. 4-114, గగ్గిపర్రు, యలమంచిలి మండలం. -ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంధములో మీ ఇరువురికి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్సు పంపినప్పటికిన్నీ అమలు జరుగనందున శ్రీ కోర్టు వారు సమన్సు గురించి పేపర్ పబ్లికేషన్ ఉత్తర్వులు ఇచ్చియున్నారు. పై నెంబరు గ్రంధము **ది. 27-3-2024వ తేదీకి వాయిదా అయివున్నది.** కావున మీరురువురు ఈ ప్రకటన వెలువడిన 30 రోజులలో శ్రీ కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో సదరు గ్రందము మీ యొక్క పరోక్షములో తీర్మానింపబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

O.N.కృష్ణ, అడ్వకేట్
తణుకు తణుకు-534211
ది.23-3-2024 సెల్:9848199440

మహారాజశ్రీ రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 102/2021

మధ్య:
మాదు లక్ష్మీనారాయణ -వాది
&
కొల్లి ఏసురత్నం, S/o. సాల్మన్‌రాజు, గోరింతోట గ్రామం, ఉండి మండలం, పశ్చిమగోదావరి జిల్లా. -ప్రతివాది

పై నంబరు దావాలో ప్రతివాదికి ఎన్ని పర్యాయములు సమన్లు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు పోస్టల్ ద్వారా పంపినను, ప్రతివాది తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా వాయిదా తెలియచేయవలసినదిగా ఆర్డరు వేసియున్నందున ఈ ప్రకటన జారీ చేయడమైనది. ప్రతివాది యొక్క **వాయిదా 27-03-2024 సం॥రం తేదీ అయివున్నది. సదరు తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** పై కోర్టు వారి ఎదుట ప్రతివాది స్వయముగా గాని, లేక తన తరపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల ప్రతివాది పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(By Order)
K.SESHAGIRI RAO, Advocate
Razole, Dr. B.R.A.Konaseema Dist., A.P.,

గ్రామపంచాయతీ కార్యాలయము, కుప్పనపూడి

టెండరు నోటీసు

రి.క. నెం./2024 తేది.23-03-2024

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, కుప్పనపూడి గ్రామపంచాయతీకి 2024-2025 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2024 నుండి 31-3-2025 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 26-03-2024 సంవత్సరము తేదీన ఉదయం 11.00 గంటల వరకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన, ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుధ్య పనులు నిర్వహణకు 4 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 3 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **పి.యన్.పి.ఆనంద్ భూషణ్**
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, కుప్పనపూడి
ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

ప్రకటన

ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, కాట్రేనిపాడు గ్రామం, ప్రత్తిపాటి యేసునాదం, తండ్రి: లక్ష్మయ్య ఇచ్చిన ప్రకటన. నా తండ్రి ప్రత్తిపాటి లక్ష్మయ్య ది. 15-03-1975న మా ఇంటి దగ్గర మరణించినారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల ముసునూరు మండల తహశీల్దార్ వారికి వారం రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు:
ప్రత్తిపాటి యేసునాదం
కాట్రేనిపాడు గ్రామం
ముసునూరు మండలం, ఏలూరు జిల్లా
సెల్: 62816 12147

పాస్‌పోర్టు పోయినది

పాలకొల్లు పట్టణంకు చెందిన ఉల్లంపర్తి సురేష్‌బాబు (ఆధార్ 909272907635) తెలుపుకొను విన్నపం ఏమనగా, నేను ది. 11-3-2024 సోమవారం మా ఇంటి నుంచి పాలకొల్లు పట్టణంలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెంబర్ **M2865811** వైజాగ్‌లో 09-10-2014లో జారీ చేసింది. జిరాక్స్ తీయు నిమిత్తం మోటార్ సైకిల్‌పై వెళు తుండగా దారిలో పడిపోయినవి. ఎంత వెతికిన దారిలో దొరకలేదు. ఎవరికైన దొరికినతే నాకు అందజేయగలరు.

ఉల్లంపర్తి సురేష్‌బాబు
S/o. లాజర్, డోర్ నెం. 3-5-3/3
శ్రీ కృష్ణ నగర్, జిడిఎం చర్చ్ వద్ద
28వ వార్డు, పాలకొల్లు
సెల్: 8341559147

ప్రకటన

మా క్లయింటున్నూ, ప॥గో॥జిల్లా, తణుకు మండలం, తణుకు వేమవరం, రి.స. నెం. 6/7ఎ రు చిరునామా కలిగి వ్యాపారం చేసిన Siri Consructions (Reg. No. 90/2015) అను భాగస్వామ్య వ్యాపార సంస్థను అందలి భాగస్వాములు అనగా దుర్గా కోటేశ్వరరావు గారి కుమారుడు (1) దుర్గా శ్రీనివాసరావు, వీరి భార్య (2) దుర్గా శ్రీదేవి, సవరం నాశయ్య గారి కుమారుడు (3) సవరం కబీర్‌దాస్, వీరి భార్య (4) సవరం జయలక్ష్మి, లేటు చిలుకూరి నాగన్న గారి కుమారుడు (5) చిలుకూరి రామకృష్ణ మోహన్ ప్రసాద్, వీరి భార్య (6) చిలుకూరి రత్నకుమారి, మునకాల ఎస్.ఎస్.వి.ప్రసాద్ గారి భార్య (7) మునకాల శిరీష, అనువార్లు అందరూ కలసి ది. 19-01-2024వ తేదీన స్వచ్ఛందంగా రద్దు చేసుకున్నారనిన్నీ, కావున సదరు భాగస్వామ్య వ్యాపార సంస్థ ఆరోజుతో రద్దు కాబడినదనిన్నీ, ఇందు మూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

గోటేటి సత్య వెంకట వరప్రసాద్
తణుకు అడ్వకేట్, తణుకు
ది.21-03-2024 సెల్: 9333444355

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) (FTC) కొవ్వూరు వారి కోర్టులో

I.P. No. 5/2024

Between:
పిటీషనరు: అయినాల శ్రీనివాసరావు
AND
రెస్పాండెంట్లు:
1) సత్యవరపు సత్యనారాయణ, S/o. కోటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం
2) పసుమర్తి వెంకట సత్యనారాయణ, S/o. కోటయ్య, జంగారెడ్డిగూడెం
3) పసుమర్తి సాయికుమార్, S/o. మంగయ్య, జంగారెడ్డిగూడెం
4) The Official Receiver, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు

పై నెంబరు గ్రంథము నందు 1వ రెస్పాండెంటును Insolvent గా Declare చేయించమని ది. 23-11-2023 సం॥రం తేదీన రిజిష్టర్డ్ కాబడిన దస్తావేజు నెం. 7953/2023 క్రియ దస్తావేజును Annul చేయించమని కోరుచూ పిటీషనరు పై నెంబరు I.P దాఖలు చేయించుకుని యున్నారు. సదరు I.P గ్రంథము ది. 11-4-2024 నకు వాయిదా ఉండియున్నది. సదరు విషయము యీ నెంబరు 1 to 4 రెస్పాండెంట్లకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చుచూ ఇతరులకెవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న **ది. 11-4-2024న ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను.

//By Order//
VOBILISETTI SAI KRISHNA
Dt: 22-3-2024 Advocate, Tanuku

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెం. 8/2023 ఇన్ ఓ.ఎస్. నెం. 279/2014

బిట్వీన్:
పులుకూరి రమాదేవి, భర్త: చౌదరయ్య, హిందూ, స్త్రీ, 42 సం॥లు, గృహిణి, డోర్ నెం. 1-43, రామన్నగూడెం గ్రామం, తాడేపల్లిగూడెం మండలం, ప॥గో॥జిల్లా, టిపిజి/ఎస్‌సిజె. -డి. హెచ్. ఆర్.
మరియు
1) శీలంశెట్టి శివ సత్యనారాయణ వరప్రసాద్, S/o. (లేటు) శ్రీనివాసరావు, హిందూ, పురుషుడు, వ్యాపారం, 33 సం॥లు, డోర్ నెం. 1-12-47/1, కె.ఎన్.రోడ్డు, తాడేపల్లిగూడెం-1, ఎస్‌సిజె.
2) శీలంశెట్టి నాగేంద్రబాబు, S/o. (లేటు) శ్రీనివాసరావు, హిందూ, పురుషుడు, వ్యాపారం, 32 సం॥లు, డోర్ నెం. 1-12-47/1, కె.ఎన్.రోడ్డు, తాడేపల్లిగూడెం-1, ఎస్‌సిజె.
3) శీలంశెట్టి పెరుమాళ్ళ నాయుడు, S/o. (లేటు) శ్రీనివాసరావు, హిందూ, పురుషుడు, వ్యాపారం, 30 సం॥లు, డోర్ నెం. 1-12-47/1, కె.ఎన్.రోడ్డు, తాడేపల్లిగూడెం-1, ఎస్‌సిజె.
4) శీలంశెట్టి వెంకటలక్ష్మీ, భర్త: (లేటు) శ్రీనివాసరావు, హిందూ, స్త్రీ, 87 సం॥లు, డోర్ నెం. 1-12-47/1, వ్యాపారం, కె.ఎన్.రోడ్డు, తాడేపల్లిగూడెం-1, ఎస్‌సిజె. -జె. డి. ఆర్.

పై నెంబరు గ్రంథములో డి. హెచ్. ఆర్. గారు శ్రీ కోర్టు వారి ద్వారా మిమ్ములను శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికీ మీరు కోర్టు నోటీసులు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారనిన్నీ, కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 19-04-2024వ తేదీ శుక్రవారం** నాటికి వాయిదా వేసినారు. మీరు **ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

తాడేపల్లిగూడెం **జి.వి.ద్వారకానాథ్**
25-3-24 డి. హెచ్. ఆర్. తరపు న్యాయవాది